నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023

NAGARKURNOOL

పేజీలు PAGES : 12



నాగర్‌కర్నూల్‌లో సిద్ధమవుతున్న సభావేదిక



- అలంపూర్ సభ : మధ్యాహ్నం ఒంటిగంట
- కొల్లాపూర్ సభ : మధ్యాహ్నం 2 గంటలు
- నాగర్‌కర్నూల్ సభ : సాయంత్రం 4 గంటలు
- కల్వకుర్తి సభ : సాయంత్రం 5

# అధినేత ఆగమనం

## నేడు గద్వాల, కందనూలు జిల్లాల్లో జననేత పర్యటన

- అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో ప్రజా ఆశీర్వాద సభలకు సన్నాహాలు
- పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు
- పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యేలు, అభ్యర్థులు
- పెద్ద ఎత్తున జనసమీకరణకు నేతల స్కెచ్
- గులాబీమయంగా సభా ప్రాంగణాలు
- బీఆర్ఎస్ సభలతో విపక్షాలకు వణుకు

వివరాలు 6లో..

జననేత రాక కోసం జగమంతా ఎదురుచూస్తున్నది. ఆదివారం జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో గులాబీ బాస్ పర్యటించనున్నారు. అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ వస్తున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో మీటింగ్‌లను గ్రాండ్ సక్సెస్ చేసే పనిలో గులాబీ పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యాయి. సభల ఏర్పాట్లను ఆయా ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ అభ్యర్థులు పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున సమీకరణ చేపట్టి అట్టహాసంగా నిర్వహించేందుకు నేతలు స్కెచ్ వేశారు. ఇప్పటికే సభా ప్రాంగణాలు గులాబీమయంగా మారాయి. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, రహదారులను జెండాలు ముంచెత్తాయి. భారీ సంఖ్యలో తరలివచ్చే జనం కోసం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధినేత ఆగమనంతో నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొనగా.. విపక్షాలకు మాత్రం వణుకుపుడుతున్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఆత్మకూరు నుంచి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

# ఉత్సవ శోభితం.. అలంకారోత్సవం

- అలంకార ప్రియుడిగా కురుమూర్తిరాయుడు
- అంబరాన్నంటిన స్వర్ణాభరణాల ఊరేగింపు
- గోవింద నామస్మరణతో మార్మోగిన ఆత్మకూరు
- ఆభరణాల ధగధగతో పులకించిన కాంచనగుహ
- కనులపండువగా కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
- పూజలు చేసిన ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

వివరాలు 8లో..

అలంకార ప్రియుడిగా కురుమూర్తి రాయుడు భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో అతిపెద్ద ఘట్టం స్వర్ణాభరణాల ఊరేగింపు అంబరాన్నంటింది. అమరచింత నుంచి పట్టువస్త్రాలను పద్మశాలీలు తీసుకురాగా.. ఆత్మకూరు ఎస్‌బీఐలో భద్రపర్చిన ఆభరణాలను బయటకు తీసి ఎమ్మెల్యే చిట్టెం దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డితోపాటు పలువురు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం గాడి వంశస్తుడైన లక్ష్మీనారాయణ పెట్టెను తలపై పెట్టుకొని ఊరేగింపుగా కురుమతి ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వాయిద్యాలైన కుర్వడోళ్లు, భాజా భజంత్రీలు, మేళతాళాల మోతలు ఓ వైపు.. మరోవైపు శివసత్తుల పూనకాలు, డీజే సౌండ్ హోరు, పటాకుల మోతతో ఆద్యంతం అట్టహాసంగా సాగింది. భక్తులు దారి పొడవునా ఆభరణాలను తాకి తన్మయత్వం చెందారు. ఆలయంలోని కురుమూర్తి రాయుడిని అలంకరించగా.. కాంచనగుహ పులకించింది. స్వామికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు. ఆదివారం ప్రధాన ఘట్టమైన ఉద్దాలోత్సవం జరగనుండగా.. భక్తులు లక్షల్లో తరలిరానున్నారు.

- ఆత్మకూరు/దేవరకద్ర రూరల్ (సీసీకుంట)/అమరచింత, నవంబర్ 18



ఆభరణాల వెలుగుల్లో కాంతులీనుతున్న కురుమూర్తి రాయుడు



కల్వకుర్తి పట్టణ వ్యూ

# కల్వకుర్తి.. ప్రగతి సిరి

- అభివృద్ధికి కేరాఫ్‌గా నియోజకవర్గం
- 70 వేల ఎకరాలకు ఎంజీకేఎల్ఐ నీళ్లు
- గురుకులాలతో విద్యాహబ్‌గా..
- కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు
- ఆర్డీవో డివిజన్, డీఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు
- నంద్యాల హైవేతో మారనున్న రూపురేఖలు

12

కల్వకుర్తి.. ప్రగతికి సిరిగా మారింది. ఉమ్మడి పాలనలోఅభి వృద్ధికిఆ మడదూరంలో నిలవగా.. తెలంగాణఏర్పడ్డాక పరుగులు పెడుతూ నవశకం ప్రారంభమైంది. విద్య, వైద్యం, సాగునీటి పరంగా గణనీయమైనడె వలప్‌మెంట్ జరిగింది. ఎంజీకేఎల్ఐ ద్వారా కృష్ణా జలాలు పారడంతో 70 వేల ఎకరాలకుఅం దుతున్నాయి. గురుకులాలు పెద్ద మొత్తంలో ఏర్పాటు కావడంతో విద్యాహబ్‌గా మారింది. కార్పొరేట్‌స్థాయిలో వైద్య సేవలందించేందుకు 'వంద' పడకల దవాఖానకు శ్రీకారం చుట్టారు. డయాలసిస్ సెంటర్ బాధితులకు ఆసరాగా నిలుస్తున్నది. ఆర్డీవో, డీఎస్పీ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. హైదరాబాద్ టు నంద్యాల వరకు హై'వే' గంగా పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే పట్టణంలో రోడ్డు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తోపాటు పార్కులను సుందరీకరించారు. దీంతో సెగ్మెంట్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

–కల్వకుర్తి, నవంబర్ 18

# జల పరవశం

- మార్కండేయ పంపు-1 ప్రారంభం
- రూ.77 కోట్లతో లిఫ్ట్ నిర్మాణ పనులు
- 7,310 ఎకరాలకు సాగునీరే లక్ష్యం
- ఐదు గ్రామాలు, 17 తండాలు సస్యశ్యామలం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మర్రి
- బిజినేపల్లి, ఖిల్లా మండలాల రైతుల్లో ఆనందం

12



విడుదలవుతున్న జలాలు